ఇందిరమ్మ ఇళ్ల ఎంపికకు పేదరికమే కొలమానం



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కలీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 10 నవంబరు, 2026 | పేజీలు : 06

ఇందిరమ్మ ఇండ్లలో దీపావళి సంబరాలు



ప్రజాపక్షం/కొత్తపల్లి : నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లలో కాంగ్రెస్ నాయకులు దీపావళి సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు మా ఇందిరమ్మ ఇండ్లలో దీపావళి సంబరాలు కార్యక్రమాన్ని కొత్తపల్లి 17, 18వ డివిజన్‌లలో ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి, డిసిసికార్యదర్శి పొన్నం సత్యనారాయణ గౌడ్‌లు పాల్గొన్నారు. డివిజన్‌కు చెందిన కొమురవెల్లి లావణ్య, పెంటి శ్రీలత నూతన ఇందిరమ్మ ఇండ్లలో పాల్గొని వారికి నూతన వస్త్రాలు సమర్పించి స్వీట్లు పంపిణీ చేశారు. కుటుంబ నింపాయని పేదవాడి సొంతింటి కళ నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పేదవాడి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. వచ్చే రెండో విడతలో ఇందిరమ్మ ఇండ్లలో కొత్తపల్లికి వందకు పైగా నూతన ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుక హనుమంత రెడ్డి, డిసిసి కార్యదర్శి గున్నాల రమేశ్, 17వ డివిజన్ పార్టీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, 18వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొన్నం శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా ఎస్సిసెల్ ఉపాధ్యక్షులు దుబ్బాసి కుమార్, బిసిసెల్ జిల్లా కార్యదర్శి యాస్వద రాజ్ కుమార్, కొత్తపల్లి సోషల్ మీడియా ఇన్‌చార్జి భూష వీరేశం, చింతల శ్రీనివాస్ రెడ్డి, బోగ రాజేశం, బైరి మహేశ్, రాపర్తి రాజు, పొన్నం భూమాగౌడ్, ఎర్రోళ్ల మల్లేశం, ఫహాద్, తదితరులు పాల్గొన్నారు.

'మా ఇందిరమ్మ ఇల్లు – దీపావళి' వేడుకలు



ప్రజాపక్షం/ధర్మపురి : ధర్మపురి పట్టణంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 'మా ఇందిరమ్మ ఇల్లు – దీపావళి' వేడుకలు ఆదివారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పట్టణంలోని మొదటి వార్డులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు బత్తిని రజిత–రమేష్, నాయిని అనూష–శ్రీనివాస్ కుటుంబాల ఇళ్ల వద్ద మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ తదితరులు కుటుంబ సభ్యులతో కలిసి దీపాలు వెలిగించి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. లబ్ధిదారులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఇల్లు ప్రతి కుటుంబానికి ఆత్మగౌరవం, భద్రత, భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు. చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి మాట్లాడుతూ ధర్మపురి పట్టణంలో ఇప్పటివరకు 157 ఇందిరమ్మ ఇళ్లకు ఒక్కొక్క ఇంటికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.7.85 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు.ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు అయ్యోరి వేణుగోపాల్,సంగి ఆనంద్,చీపిరిశెట్టి రాజేష్,ఒజ్జల లక్ష్మణ్, కొమురెల్లి పవన్,వీరవేణి నాగలక్ష్మి ,మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సత్వరమే అర్జీల పరిష్కారం

కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్



ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్: అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.ప్రకాష్ కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పాలకుర్తి మండలం పుట్నూరు గ్రామానికి చెందిన మేరుగు.లచ్చయ్య సర్వే నెంబర్లు 316/ఈ లో 26 గుంటల భూమి, సర్వేనెంబర్ 430లో 6గుంటల భూమి, సర్వే నెంబర్ 434/A లో 6గుంటల భూమి పాసు పుస్తకంలో నమోదు చేయాలని కొరకు దరఖాస్తు చేసుకోగా తాసిల్దార్ పాలకుర్తి కు రాస్తూ పరిశీలించాలని ఏవో తెలిపారు.ఓదెల మండలం కొలనూరు గ్రామానికి చెందిన కర్రే.భాగ్యలక్ష్మి తనకు గృహ జ్యోతి పథకంలో 200 యూనిట్ల విద్యుత్ సబ్సిడీ అమలు కావడంలేదని దరఖాస్తు చేసుకోగా ఓదెల ఎంపీడీవోకు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎలిగేడు మండలం లోకాపేట గ్రామానికి చెందిన పాపని.అనూష తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడిహోసింగ్ కు రాస్తూ పరిశీలించాలని ఏవో తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ హెచ్.విభాగ పర్యవేక్షకులు ఈశ్వర్ ,సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం

అదనపు కలెక్టర్ గడ్డం నగేశ్



ప్రజాపక్షం /రాజన్న సిరిసిల్ల : ప్రజావాణిలో ప్రజలు సమర్పించే ధరఖాస్తులను త్వరితగతి న పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ గ డ్డం నగేశ్ ఆదేశించారు. సమీకృత జిల్లా కా ర్యాలయాల సముదాయంలోని ఆడిటోరియ ంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కా ర్యక్రమానికి అదనపు కలెక్టర్ హాజరై ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించారు. ధరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా చూడాలని ఎ ప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 66 ధరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డిఒ కార్యాలయాల్లో

సిరిసిల్ల ఆర్‌డిఒకార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 5 ధరఖాస్తులు, ఆలాగే వేముల వాడ ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 2 ధరఖాస్తులు వచ్చాయి. ఆయా శాఖల అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు.

మండల కార్యాలయాల్లో

ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని మండలాల్లోని ఎంపిడిఒ కార్యాలయాల్లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఎంపిడిఒల ఆధ్వర్యంలో నిర్వహించి ప్రజల నుంచి వివిధ మండలాల నుంచి 27 ఫిర్యాదులు స్వీకరించారు.

విఒ సంఘ భవనాలకు శంకుస్థాపన



ప్రజాపక్షం / చందుర్తి : మండలం లోని జోగాపూర్ గ్రామం లో త్రివే ణి , గాయత్రి విఒ సంఘాలకు నూతనంగా నిర్మించనున్న భవనాలకు ప్రభుత్వ విప్ , వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సోమవారం శంకుస్థాపన చేశారు. మహిళా సంఘాల ఆత్మ గౌరవానికి పక్కా సంఘ భవనాల నిర్మాణం చేపడుతున్నామన్నారు.మహిళా సంఘ భవనాల నిర్మాణం 5 నె లల్లో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.ప్రతి కుటుంబానికి భరో సా కల్పించే విధ ంగా రేషన్ కార్డు ప్రాతిపదికన ఈ నెల 19 నుండి ఇందిరమ్మ కుటుంబ భీమ అమలు చేయనున్నామన్నారు.ఇందిరమ్మ కమిటీ సభ్యులు , ప్రజాప్రతినిధులు , అధికారులు ఇంటింటికి వెళ్ళి అర్హులను గుర్తించి ఈ పథకంలో చేరుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు , నాయకులు , అధికారులు , మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



మానవీయ కోణంలో ప్రజా సమస్యల పరిష్కారం



వివరాలు మెయిన్‌లో...

అభివృద్ధిని అడ్డుకునే దౌర్భాగ్య స్థితిలో బిఆర్ఎస్ లేదు

బిజెపి, కాంగ్రెస్ విమర్శలపై మండిపడ్డ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్



ప్రజాపక్షం/కరీంనగర్ : కరీంనగర్ డంప్ యార్డ్ అంశంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చేస్తున్న అర్థరహిత ప్రకటనలపై కరీంనగర్ మాజీ మేయర్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నగర కార్పొరేటర్లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కరీంనగర్ ముఖ చిత్రాన్ని మార్చి, నగర అభివృద్ధి ప్రధాతగా నిలిచింది మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాత్రమేనని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో, గంగుల కమలాకర్ హయాంలో కరీంనగర్‌కు వందల కోట్ల నిధులు తెచ్చి అద్భుతమైన మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత బీఆర్ఎస్‌దేనని గుర్తుచేశారు. అభివృద్ధి పనులను అడ్డుకోవాల్సిన ఖర్మ, అవసరం తమకు లేదని తేల్చిచెప్పారు. కాంట్రాక్టర్లను భయపెడుతున్నారని, పనులను అడ్డుకుంటున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. బండి సంజయ్ స్వయంగా కేంద్ర హోంశాఖలో ఉన్నారని, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి కూర్చొని, ఎవరు పనులు అడ్డుకుంటున్నారో వారిపై తక్షణమే కేసులు పెట్టి సమగ్ర విచారణ జరిపించాలని సవాల్ విసిరారు. ఆధారాలు లేకుండా చిల్లర ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేస్తామని మాటలు చెప్పే మంత్రులు, క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. కరీంనగర్ ప్రజలకు అన్నీ తెలుసని, ఎవరు అభివృద్ధి చేశారో, ఎవరు రాజకీయ లబ్ధి కోసం నాటకాలు ఆడుతున్నారో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా నిందారోపణలు ఆపి, డంప్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నగర బీఆర్ఎస్ కార్పొరేటర్లు, ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

అదనపు 5 ఎంవిఎ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

ప్రజాపక్షం/జమ్మికుంట : టిజిఎన్‌పిడిసిఎల్ కరీంనగర్ ఆపరేషన్ సర్కిల్ పరిధిలో విద్యుత్ పంపిణీ వ్యవస్తను మరింత బలోపేతం చేస్తూ జమ్మికుంట ఆపరేషన్ సబ్ డివిజన్ పరిధిలోని వావిలాల, బిజిగిరి షరీఫ్ 33/11 కేవీ సబ్ స్టేషన్‌లలో అదనంగా ఏర్పాటు చేసిన 5 ఎంవీఏ సామర్థ్యం గల పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను సోమవారం ఎస్ఈ/ఆపరేషన్, కరీంనగర్ ఎ.విజయేందర్ రెడ్డి విజయవంతంగా ఛార్జింగ్ చేసి విద్యుత్ సరఫరాకు అందుబాటులోకి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుతో సబ్ స్టేషన్ల విద్యుత్ సరఫరా సామర్థ్యం పెరగడంతోపాటు ప్రస్తుతం ఉన్న పవన్ ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ భారం తగ్గుతుందన్నారు. తద్వారా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొంటూ ఓవర్ లోడ్ సమస్యలను నివారించడానికి పరిసర గ్రామాల వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన నమ్మకమైన విద్యుత్ సరఫరా అందించడానికి వీలవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ/ఆపరేషన్, హుజురాబాద్ లక్ష్మా, డీఈ/కన్‌స్ట్రక్షన్ చంద్రమౌళి, ఏడీఈ/జమ్మికుంట,ఎఇ/తనుగులతోపాటు ఇతర విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానిక విశ్రాంతి భవనంలో జిల్లా కన్వీనర్ పల్లె శాంతిరాజ్,జిల్లా కన్వీనర్ రమేష్,జిల్లా నాయకులు బచ్చలి రాజయ్య ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 14న సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్లింగంపల్లి హైదరాబాదులో సమావేశం జరుగుతుందని మండలంలోని అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, అడ్లురి లక్ష్మణ్ కుమార్,గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరవుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు న్యాతరి శ్రీనివాస్, మంథని రమేష్,ఏనగందుల నాంపల్లి,పల్లె శ్రీనివాస్,న్యాతరి మహేందర్,మాటూరి రత్నం,న్యాతరి రాజకుమార్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



సొంతింటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్‌దే



ప్రజాపక్షం/కొత్తపల్లి : ఇళ్లు లేని ప్రతి ఒక్క కుటుంబానికి సొంతిల్లు నిర్మించి ఇవ్వాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ గృహాలను మంజూరు చేసిందని ఇండ్లు పూర్తయిన తర్వాత వచ్చిన మొదటి దీపావళి పండుగను లబ్ధిదారులు ఎంతో సంతోషంగా జరుపుకున్నారని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం బహదూర్‌ఖాన్‌పేట, దుబ్బపల్లి గ్రామాలలో నరేందర్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి దీపాలు వెలిగించి టపాసులు పేల్చి దీపావళి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లు లేని ప్రతి కుటుంబానికి స్వంత ఇల్లు కట్టిస్తామని చెప్పి మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇండ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు ఇది మొదటి దీపావళి పండుగ అని లబ్ధిదారులు ఎంతో సంతోషంగా స్వంతింటిలో దీపావళి పండుగ జరుపుకోవడం అందులో మేము భాగస్వాములం కావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బహదూర్‌ఖాన్‌పేట, దుబ్బపల్లి సర్పంచులు గుర్రం సంధ్య తిరుపతి రెడ్డి, మోతె ప్రశాత్ రెడ్డి, ఉప సర్పంచులు తప్పట్ల రమేశ్, అలువాల శ్రీకాంత్, సెక్రటరీలు మహేందర్, సుజాత, లబ్ధిదారులు బుర్ర మానస అనిల్, మోతె వెన్నెల, సిరిగిరి స్వరూప, జూబ్లీనగర్ , చామనపల్లి సర్పంచులు కమల్ గౌడ్, బోగొండ ఐలయ్యతోపాటు వార్డు మెంబర్లు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సాయికిరణ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : తనకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించి,కౌన్సిలర్ గా చేసిన ప్రభుత్వ విప్ కు వినూత్న రీతిలో ప్రభుత్వ విప్ విజయ రమణారావు నివాసం ముందు అభిమానులు యువత,పార్టీ శ్రేణుల మధ్య ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ యాదవ్, యువ నేత గోదల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో వేదిక ఏర్పాటు చేసి, రాత్రి 12 గంటలకు విజ్ఞన్నకు, జన్మదిన శుభాకాంక్షలు తెలిపి గురుతర బాధ్యతను నిర్వర్తించారు. ఈ సందర్భంగా ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ యాదవ్, యువ నేత గోదల సునీల్ రెడ్డి మాట్లాడుతూ మా అభిమాన విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నిత్యం ప్రజా సేవలో తనదైన శైలిలో దూసుకుపోతూ, ఏమాత్రం వెనకడుగు వేయకుండా ప్రజా సేవ చేయడం గర్వకారణంగా ఉందన్నారు. అలాంటి మంచి మనసున్న విజ్ఞన్న జన్మదిన వేడుకలు పండుగ వాతావరణంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. రానున్న రోజులలో విజ్ఞి అన్న మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని, ప్రజాసేవలో ఓటమెరుగని నాయకునిగా ఉండాలని కోరారు.ఈ జన్మదిన సంబరాల్లో, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర యువ నేత దుగ్యాల సంతోష్ రావు తో పాటు పార్టీ శ్రేణులు అభిమానులు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పెన్షనర్లు లైవ్ సర్టిఫికెట్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి, కమిషనర్



ప్రజాపక్షం/రామగిరి : ఉద్యోగ విరమణ పొందిన పెన్షనర్లు లైవ్ సర్టిఫికెట్ సమర్పించుట కొరకు ఏర్పాటుచేసిన క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు,రామగుండం3 ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ యం.రామ్మోహన్, సీఎంపిఎఫ్ కమిషనర్ డాక్టర్ కె.గోవర్ధన్ లు అన్నారు.సోమవారం సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో పెన్షనర్స్ లైవ్ సర్టిఫికెట్ సమర్పించుట కొరకు, కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్,గోదావరిఖని శాఖ, సింగరేణి రామగుండం3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఆధ్వర్యంలో రెండు రోజులు నిర్వహించనున్న డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపెయిన్5.0 శిబిరాన్ని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు,రామగుండం3 ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ యం.రామ్మోహన్,సీఎంపిఎఫ్ కమిషనర్ డాక్టర్ కె.గోవర్ధన్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు ప్రతి సంవత్సరం నవంబర్ మాసంలో లైవ్ సర్టిఫికెట్ ను సమర్పించాలని,దానిని మరింత సులభతరం చేయాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్, సింగరేణి సంస్థ వారు సంయుక్తంగా కలిసి పెన్షనర్స్ లైవ్ సర్టిఫికెట్ సమర్పించడానికి రెండు రోజుల పాటు ఈ క్యాంపును పెట్టడం జరిగిందని, లైవ్ సర్టిఫికెట్ ను మొబైల్ ఉమంగ్ అనే యాప్ ద్వారా చేసుకొనుటకు అవకాశం కలదని, ఉద్యోగ విరమణ పొంది పరిసర ప్రాంతాల్లో ఉన్న ఉద్యోగులు ఎవరైనా ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ క్యాంపు మంగళవారం కూడా ఇక్కడ కొనసాగించడం జరుగుతుందని ఇట్టి సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు.కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్,పర్సనల్ విభాగాధిపతి యండి.ఆసిఫ్,తోపాటు ఇతర అధికారులు, సీఎంపిఎఫ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అరుణాచలానికి కరీంనగర్ నుంచి సూపర్ లగ్జరీ బస్సు

ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కరీంనగ1 డిపో ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం అరుణాచలం తీర్థ యాత్రకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేసినట్లు కరీంనగర్ 1 డిపో మేనేజర్ ఐ.విజయ మాధురి తెలిపారు. ఈ ప్రత్యేక బస్సు నవంబర్ 13వ తేది శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు కరీంనగర్ నుంచి బయలుదేరనుంది. నవంబర్ 14న కాణిపాకం, కంచిలోని రెండు ఆలయాలను దర్శించుకున్న అనంతరం అదేరోజు రాత్రి అరుణాచలం చేరుకుంటుంది. అక్కడ గిరి ప్రదక్షిణతో పాటు స్వామివారి దర్శనం చేసుకున్న తర్వాత నవంబర్ 15వ తేది మధ్యాహ్నం తిరుగు ప్రయాణం ప్రారంభమవుతుందని తెలిపారు. అనంతరం జోగులాంబ అమ్మవారి దర్శనం చేసుకొని నవంబర్ 16వ తేది సోమవారం సాయంత్రం కరీంనగర్‌కు చేరుకుంటుందని పేర్కొన్నారు. ఈ యాత్రకు పెద్దలకు రూ.5 వేలు, పిల్లలకు రూ.3750 చొప్పున ఛార్జీ నిర్ణయించారని భోజనం, ఇతర వ్యక్తిగత ఖర్చులను ప్రయాణీకులే భరించాల్సి ఉంటుందని మరిన్ని వివరాలు, టికెట్ బుకింగ్ కోసం 73828 49352, 9959225920 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

మూడోసారి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కామునీ వనిత

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మూడోసారి నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాపై నమ్మకం ఉంచి మూడోసారి మహిళా విభాగం కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు అప్పగించినందుకు ఏఐసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలంబాకు తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణక్కకు, ఈ నియామకానికి సహకరించిన వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్‌లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గ్రామానికి, ప్రతి గడపకు తీసుకెళ్లడంలో మహిళా కాంగ్రెస్ కార్యకర్తగా నావంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ బాధ్యతను మరింత అంకితభావంతో నిర్వహిస్తూ మహిళల సమస్యలపై పోరాడుతూ మహిళా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం మహిళల హక్కుల కోసం పోరాడుతానని స్పష్టం చేశారు.

శాతవాహనలో అంతర్ కళాశాలల ఆర్చరీ, కబడ్డీ జట్టు ఎంపిక పోటీలు

ప్రజాపక్షం/కరీంనగర్ రూరల్ : శాతవాహన విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో సోమవారం అంతర్ కళాశాలల ఆర్చరీ, కబడ్డీ జట్ల ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.సతీష్ కుమార్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఉల్లాసానికి క్రమశిక్షణకు, సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని అన్నారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుతూ విశ్వ విద్యాలయానికి జాతీయస్థాయిలో మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ ఎంపిక పోటీలు స్పోర్ట్స్ సెక్రటరీ డా.నజిముద్దీన్ మున్వర్, స్పోర్ట్స్ అండ్ యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ డా.కృష్ణకుమార్, పీడీ విజయ్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ పోటీల్లో వివిధ కళాశాలలకు చెందిన పీడీలు శ్రీధర్, దినేశ్, అరుణ్, అజయ్, శ్రీనాథ్, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను విశ్వవిద్యాలయ జట్లకు ఎంపిక చేశారు.

సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

ప్రజాపక్షం/ధర్మపురి : ధర్మపురి మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డులో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నాగలక్ష్మి మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో పట్టణంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. రాబోయే 2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని ధర్మపురి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా దశలవారీగా రోడ్లు, డ్రైనేజీ తదితర పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనబట్ల దినేష్,ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ బాలె గంగాధర్, ఏఈ ధర్మరాజ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చిట్యాల గంగాధర్, కౌన్సిలర్లు అయ్యోరి వేణుగోపాల్,సంగి ఆనంద్,చీపిరిశెట్టి రాజేష్, వీరవేణి నాగలక్ష్మి, ఓజ్జల లక్ష్మణ్, నాయకులు వేముల రాజేష్,సుముఖ్, ప్రసాద్,రఫియోద్దీన్,తిరుపతి,శ్రవణ్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

వడ్డీ రహిత రుణాలతో పేద, మధ్యతరగతి వ్యాపారులకు చేయూత

ప్రజాపక్షం /కోరుట్ల : సమాజంలోని పేద, మధ్యతర గతి ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు చి న్నచిన్న వ్యాపారాలు నిర్వహించుకునే వారికి ఆర్థిక స హాయం అందించడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని సేవామ్యాక్స్ మైక్రో ఫైనాన్స్ ప్రతినిధులు అహ్మద్ అ బ్దుల్ నయీమ్ తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించి న విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,వడ్డీ ర హిత ఆర్థిక సహకారం ద్వారా ప్రజలు స్వయం ఉపాధి పొందుతూ తమ కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసుకోవాలని ఆకాంక్షించారు. సేవామ్యాక్స్ సంస్థ తె లంగాణ,ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఇతర ప్రాంతాల్లోనూ తన సేవలను విస్తరిస్తోందని, ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఆరు బ్రాంచీలు ఉన్నాయని ఇలియాస్ ఖాన్ వివరించా రు. తెలంగాణ, కర్ణాటక ప్రాంతాల్లో సుమారు 1.25 లక్షల మంది సభ్యులు ఉన్నారని, ప్రతి నెలా కోట్లాది రూపాయల లావాదేవీలు జరుగుతున్నాయని వెల్లడిం చారు. నిజామాబాద్ బ్రాంచ్ సంస్థలో అతిపెద్ద బ్రాంచ్ గా కొనసాగుతోందని,అక్కడ ప్రతిరోజూ సుమారు కో టి రూపాయల వరకు లావాదేవీలు జరుగుతున్నా యని తెలిపారు.

వడ్డీకి బదులుగా నామమాత్రపు సర్వీస్ ఛార్జీ: సంస్థ ద్వారా చిన్న వ్యాపారులు, తోపుడు బండ్ల వ్యాపారు లు,చిరు వ్యాపారులు, పాన్ షాపులు,జ్యూస్ సెంటర్లు తదితర వ్యాపారాలు నిర్వహించే వారికి రుణ సదు పాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. రుణాలను ఎనిమిది వాయిదాల పద్ధతిలో తిరిగి చెల్లించే విధానం అమ లులో ఉందని పేర్కొన్నారు.లక్ష రూపాయల రుణానికి ఆరు నెలల కాలానికి రూ.4,000 సర్వీస్ ఛార్జీ మాత్రమే తీసుకుంటామని,మూడు నెలల్లోనే రుణం చెల్లిస్తే రూ.2,000 మాత్రమే వసూలు చేస్తామని వివ రించారు. మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వస ల్లం బోధనల ప్రకారం, అవసరంలో ఉన్నవారికి రుణ సహాయం అందించి, తిరిగి అదనపు లాభం ఆశించ కుండా ఇచ్చిన మొత్తాన్ని మాత్రమే స్వీకరించడం ద్వారా దైవప్రసన్నత పొందవచ్చని వారు పేర్కొన్నారు. పేద ప్రజల అవసరాలను గుర్తించి, వడ్డీ భారం లేకుండా ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి జీవితాల్లో మార్పు తీసుకురావడమే తమ సంస్థ ఆశయ మని సేవామ్యాక్స్ ప్రతినిధులు వెల్లడించారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి


ప్రజాపక్షం/జగిత్యాల : ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వర గా పరిష్కరించాలని అధికారులను జిల్లా క లెక్టర్ సత్యప్రసాద్ అదేశించారు.సోమవా రం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించి న ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు,విన తులను స్వీకరించారు.ఈ సందర్భంగా జి ల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేం ద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడా కి ప్రజావాణికి వస్తారని,అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కా రానికి చొరవ చూపాలని అన్నారు.అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండిం గ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికా రులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్ర మానికి 32 ఫిర్యాదులు,వినతులు వచ్చాయ ని,వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకో వాలని సూచించారు.అనంతరం ఇదివరకు ప్రజావాణి లో వచ్చిన పెండింగ్ దరఖా స్తులు త్వరగా పరిష్కరించాలని లేని యెడల సంబంధిత జిల్లా అధికారి బాధ్యునిగా చేస్తూ మెమో జారీ చేయబడునని ఆదేశిం చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రసూనాంబ,జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్,తదితరులు ఉన్నారు.

ఆటో యూనియన్ అధ్యక్షుడిగా షేక్ హైదర్

ప్రజాపక్షం/పెగడపల్లి : మండలంలోని బతికపల్లి గ్రామంలోని గాయత్రీ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా షేక్ హైదర్ (షే కీల్) ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షుడిగా కడారి అంజయ్య,ఉపాధ్యక్షు డిగా తిరుపతి, క్యాషియర్‌గా స్వర్గం సత్తయ్య,అన్ని రూట్ల డైరెక్టర్‌గా మడిగేల సత్తయ్య, సయ్యద్ సాదిక్,పెయ్యాల శ్రీధర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు షేక్ హైదర్ (షేకీల్) మాట్లాడుతూ ఆటో కార్మికులకు ఎలాంటి సమస్య ఎదురైనా ముందుండి పరిష్కారా నికి కృషి చేస్తానని,యూనియన్ సభ్యుల సంక్షేమానికి నిరంతరం పాటుపడతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాటిపర్తి అంజిరెడ్డి,కడారి మహేష్,సయ్యద్ ఫాజల్, పోరండ్ల శ్రీనివాస్,అజయ్, కడారి చిన్న, కోమాకుల నాగరాజు,సాంబ గంగన్న, రమేష్, హరీష్,అరుణ్,తదితరులు పాల్గొ న్నారు.

సమస్యలను పరిష్కరించేందుకే గ్రీవెన్స్ డే

జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్



ప్రజాపక్షం/జగిత్యాల టౌన్: సమ స్యలను పరిష్కరించేందుకే గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు.జిల్లా పోలీసు కార్యా లయంలో ఎస్పీ అశోక్ కుమార్ సోమవారం ప్రజల నుండి వచ్చిన పలు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించారు.జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 15 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను వివ రంగా తెలుసుకున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలను ఎస్పీ గారికి నేరుగా వివరించారు. ప్రతి ఫిర్యాదుదారుడి సమస్యను జిల్లా ఎస్పీ తెలుసుకొని సంబంధిత పత్రాలను పరిశీలించి ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా, పారదర్శకంగా విచారించి బాధి తులకు త్వరితగ తిన న్యాయం అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో పరి ష్కరించగల సమస్యలను ఆలస్యం లేకుండా వెంటనే పరి ష్కరించాలని, విచారణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. జిల్లా పోలీసు శాఖ ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించేందుకు కట్టుబడి ఉందని,ప్రతి ఫిర్యా దును బాధ్యతాయుతంగా పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తోందని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు,తదితరులు ఉన్నారు.

పెద్దగట్టు,చిన్నగుట్టల భూములపై వివాదం

ప్రజావాణిలో కలెక్టర్‌కు గ్రామస్తుల ఫిర్యాదు



ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ : బీర్పూర్ మండలం కోమన్ పల్లి గ్రామ పరిధిలోని పెద్దగట్టు, చిన్నగుట్టల భూముల విషయంలో వివాదం నెలకొంది. ఈ భూము లకు సంబంధించి తమకు అన్యాయం జరుగుతోందని ఆరోపిస్తూ సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగే ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు గ్రామస్థులు ఫిర్యాదు చేశారు.జిల్లా కలెక్టర్‌కు అందజేసిన వినతిపత్రంలో గ్రామ స్థులు పలు అంశాలను ప్రస్తావిస్తూ కోమన్ పల్లి గ్రామంలో పెద్దగట్టు, చిన్నగుట్టల పరిధిలో సుమారు 50 ఎకరాల భూమి ఉందని,గతంలో ఈ భూములపై గ్రామస్థులకు హక్కులు,సంబంధాలు ఉన్నాయని వారు పేర్కొ న్నారు.అయితే ప్రస్తుతం కొంతమంది వ్యక్తులు ఈ భూము లను తమ ఆధీనంలోకి తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నా రని, కట్టలు వేసి సాగు చేసుకోవడంతో పాటు భూముల స్వరూపాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఫిర్యాదులో గ్రామస్థులు పేర్కొన్నారు.ఈ వ్యవహారంపై గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తూ, భూములపై పూర్తి స్థాయి విచా రణ చేపట్టాలని కోరారు.గ్రామ ప్రజలకు సంబంధించిన భూముల విషయంలో ఎలాంటి అన్యాయం జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, భూముల హక్కులు, రికార్డులను పరిశీలించి వాస్తవాలను వెలికితీ యాలని కలెక్టర్‌ను గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.

ఘనంగా అలయ్ బలయ్ వేడుకలు



ప్రజాపక్షం/రామగిరి : కమాన్పూ ర్ మండల కేంద్రంలో స్థానిక బ స్టాండ్ అంబేద్కర్ స్టార్చ్ ఆవరణలో వన్ వరల్డ్ వన్ పీపుల్ వ్యవస్థాపకు డు రానవేణి లక్ష్మ ణ్ ఆధ్వర్యంలో అలై బలయి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీపావళి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం రోజు నిర్వహిం చిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గాండ్ల మోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కమాన్పూర్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు తాటికొండ శంకర్,బిజెపి మాజీ ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్,బిఆర్ఎస్ యువత అధ్యక్షుడుబొమ్మగాని అనిల్ ,బిజెపి జిల్లా నాయకులు మచ్చగిరి రాము, బిసిసంక్షేమ సంఘం అధ్యక్షులుడు నల్లవెల్లి శంకర్,కాంగ్రెస్ పార్టీ నా యకులు భూంపల్లి రాజయ్య,మత్స్య శాఖ చైర్మన్ గడప కృ ష్ణమూర్తి పాల్గొని అలైబాలయి కార్యక్రమం గురించి మా ట్లాడరూ ఉదయం ప్రారంభమైన వేడుకలు మధ్యాహ్నం భోజన కార్యక్రమం అనంతరం కొంత విరామం తీసుకుని సాయంత్రం ఏడు గంటలకు లక్ష్మి పూజ స్థానిక పురోహి తుల చేత నిర్వహించారు. ఈ వేడుక ల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్ మాట్లాడుతూ ఎలాంటి స్వలా భం చూసుకోకుండా నిస్వా ర్థంగా కొన్ని సంవత్సరాలుగా కమాన్పూర్ మండలంలో అనేకమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రానవేణి లక్ష్మ ణ్ ని కొనియాడారు.ఈ కార్య క్రమంలో చత్రపతి శివాజీ వ్యవస్థాపకుడు జంగాపల్లి శ్రీని వాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నగనూరి నర సయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్క రవి,బిజెపి జిల్లా నాయకులు మల్లారపు అరుణ్ కుమార్,జంగాపల్లి అజయ్,దాసరి సురేందర్,గుర్రం లక్ష్మీ,మల్లు నక్క శంకర్,హెచ్ఎంఎస్ నాయకులు హెచ్ ఎం స్ నాయకులు నజీమ్,పిన్నింటి రవీందర్ రెడ్డి,తీగల శ్రీధర్,జంగాపల్లి అజయ్,చత్రపతి శివాజీ,అధ్యక్షులు శేఖర్,చిప్పకుర్తి కనుక దాసరి రామచందర్,స్థానిక విలేఖరి కొండ రమేష్,మెకా నిక్ సత్యం,గుల్లం మాజీ సర్పంచ్ నీలం శ్రీని వాస్,సతీష్,తదితరులు పాల్గొన్నారు.

పిల్లి దాడితో కలకలం!



ప్రజాపక్షం /పెగడపల్లి : పెగడపల్లి మండలం వెంగ లాయిపేట గ్రామంలో ఓ పి ల్లి బీభత్సం సృష్టించింది. గ్రామంలో పలువురిపై దాడి చేయడంతో ఆరుగురు గా యపడ్డారు. ఈ ఘటనతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యా రు.విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్, గోపాల్, ఉపసర్పంచ్ రాజేందర్ వెంటనే స్పందించి పిల్లిని పట్టుకునే ందుకు చర్యలు చేప ట్టారు. వార్డు సభ్యుడు ఐతరవేణి గంగాధర్ సహకారంతో చేపలు పట్టే వల సాయంతో పిల్లిని బంధించారు.అనంతరం దానిని గ్రామానికి దూరంగా ఉన్న అటవీ ప్రాంతంలో విడిచిపెట్టడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

టిఎస్‌యుటిఎఫ్ వీర్నపల్లి మండల కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం/వీర్నపల్లి: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టిఎస్‌యుటిఎఫ్) వీర్నపల్లి మండల నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టిఎస్‌యుటిఎఫ్‌జిల్లా కార్యదర్శి సిహెచ్. రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికల కార్యక్రమానికి మరో జిల్లా కార్యదర్శి తిరుపతి జాదవ్ పరిశీలకులుగా వ్యవహరించి ఎన్నిక ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మండల నూతన కార్యవర్గ వివరాలను అధికారికంగా ప్రకటించారు. అధ్యక్షుడిలుగా కలకుంట్ల రవి, ప్రధాన కార్యదర్శిగా కముటం శేఖర్, ఉపాధ్యాక్షు డిగా అక్కనపల్లి దేవరాజు, మహిళా ఉపాధ్యాక్షురాలిగా కందుకూరి రజితదేవి, కోశాధికారిగా మల్లారపు ప్రతాప్ కుమార్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ... ఉపాధ్యా యుల సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. వలువురు మండల ఉపాధ్యా యులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

భూగర్భ జలాల పెంపునకు ప్రత్యేక చర్యలు



ప్రజాపక్షం /పెగడపల్లి : మండలంలోని మద్దులపల్లి గ్రామ అభివృ ద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన సర్పంచ్ వెల్మ బాలరాం రెడ్డి, వివి–జిరామ్‌జి పథకం కింద నీటి సంరక్షణ, పారిశుద్ధ్య మెరుగుద లకు చర్యలు చేపట్టారు.ఇందులో భాగంగా గ్రామంలో భూగర్భ జలాల పెంపునకు నీటి పునర్భరణ నిర్మాణం, సామూహిక ఇంకుడు గుంత నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడంతో పాటు, గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు ఈ నిర్మాణాలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెంటాల తిరుపతి,పంచాయతీ కార్య దర్శి నదీమ్ హుస్సేన్,ఫీల్డ్ అసిస్టెంట్ రాజిత,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయాల నిర్మాణానికి భూమి కేటాయించాలి

ప్రజాపక్షం /పెగడపల్లి : మండలం ఏడుమోటలపల్లి గ్రామంలో బీరయ్య, చౌడమ్మ దేవాలయాల నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం కే టాయించాలని కోరుతూ గ్రామ యాదవ కుల సంఘం పెద్దలు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్‌కు వినతిపత్రం సమ ర్పించారు. సోమవారం ధర్మపురిలోని మంత్రి క్యాంపు కార్యాలయం లో మంత్రిని కలిసి తమ విజ్ఞప్తిని తెలియజేశారు. యాదవ సంఘం పె ద్దల వినతిపై మంత్రి సానుకూలంగా స్పందించి, ఆలయాల నిర్మాణా నికి అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని కేటాయించేలా చర్యలు తీసుకోవా లని జగిత్యాల ఆర్‌డిఒను వెంటనే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెగడపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్,మాజీ మా ర్కెట్ కమిటీ చైర్మన్ ఓరుగల శ్రీనివాస్,యాదవ సంఘం అధ్యక్షుడు ,మాజీ సర్పంచ్ వీరబోయిన రాజమల్లు,ఉప సర్పంచ్ రజిత కొముర య్య నాయక్,ఉపాధ్యక్షులు తిరుపతి,మాజీ అధ్యక్షులు కుంటయ్య, కోశాధికారి సలేందుల రవి,నాయకులు వీరబోయిన రమేష్,గం గయ్య,ప్రశాంత్,మహేష్,మల్లయ్య,మహేష్,తదితరులు ఉన్నారు.

ఉమ్మడి జిల్లా స్థాయి ఖో-ఖో పోటీలకు ఎంపిక

ప్రజాపక్షం/జగిత్యాల: ఉమ్మడి జిల్లా స్థాయి ఖోఖో పోటీలకు జగిత్యాల అర్బన్ మండలం దరూర్ లోని మౌంట్ కార్మెల్ హై స్కూల్‌కు చెందిన క్రీడాకారిణి సమ్రా సిమిణ్ ఎంపిక అయింది.రానున్న రోజుల్లో పెద్దపల్లిలో జరగనున్న ఉమ్మడి జిల్లా పోటీలకు జగిత్యాల జిల్లా నుండి సమ్రా ప్రాతినిత్యం వహించనుంది.ఈ సందర్భంగా క్రీడాకారిణిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ జ్యోతిస్మరయ,సిస్టర్స్ రేజిన,లిల్లీ,రాణి,వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు.

జెసిబి యూనియన్ మండల కార్యవర్గం ఎన్నిక

ప్రజాపక్షం/మల్లాపూర్: మల్లాపూర్ మండల జెసిబి జూనియర్ మండల కార్యవర్గ సమావేశాన్ని ఇటీవలే ఏర్పాటు చేసుకుని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈమెరకు మండల జెసిబి యూనియన్ అధ్యక్షుడిగా వాల్గొండా గ్రామానికి చెందిన మండ సత్యం, ఉపాధ్యక్షుడిగా ఇట్టేడి సాగర్ రెడ్డి (గుండంపల్లి),కోశాధికారిగా నరేష్ (మల్లాపూర్) లతోపాటు కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల జెసిబి యూ నియన్ సభ్యులు ఉన్నారు.

ప్రతీ విద్యార్థి చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

ప్రజాపక్షం/మల్లాపూర్: మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, పలువురు పాలకవర్గ సభ్యులు సోమవారం సందర్శించారు.ఈ మేరకు విద్యార్థులతో సమావేశమై మాట్లాడారు. పరీక్షల సమయం ఆసన్నమవుతున్నందున ప్రతీ విద్యార్థి చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి కళాశాలకు విద్య నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించి కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డం సోమారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ,అధ్యాపకులు నంచర్ల రాజేష్ ,శ్రీను,నరేష్, రజిత, రజనీ, రాజేందర్,8వార్డు సభ్యుడుసామాజిక కార్యకర్త ఏసుగు వెంకట్ రెడిలున్నారు.

చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ : విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ప్రశ్నించే తత్వం, పరిశీలనా శక్తిని పెంపొందించడమే లక్ష్యంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్–2026 వాల్ పోస్టర్‌ను సోమవారం ఇన్‌చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి రామ్‌రెడ్డి,కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీధర్, సురేందర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా నిత్యజీవితంలోని అంశాలను శాస్త్రీయ దృక్పథంతో విశ్లేషించాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ పరీక్షలో భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జనరల్ సెక్రటరీ జనగామ శ్రీవిష్ణు, జిల్లా ఉపాధ్యక్షుడు అరెల్లి లక్ష్మణ్, కార్యదర్శులు కె.లక్ష్మణ్,తీట్ల రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/బీరుపూర్ : జగిత్యాల జిల్లా బీర్పూర్ గ్రామానికి చెందిన జూపల్లి రామారావు తల్లి కమల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో సర్పంచ్ హరీష్,టెంపుల్ చైర్మన్ శ్రీనివాస్, ఉపసర్పంచ్ జితేందర్,నాయకులు కృష్ణారావు రమణ రావు,జగన్ మోహన్ రావ్, సంపత్,ప్రసాద్, లక్ష్మణ్ ,సుభాష్,రాజేశం,తదితరులు ఉన్నారు. నర్సింహులపల్లి గ్రామానికి చెందిన కారోబార్ గొర్ల గోపాల్ భార్య గొర్ల అనిత మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సృజనా సుశీన్ ఉపసర్పంచ్ మల్లేశం,వార్డు సభ్యులు శీలం రవి,తాడుక లక్ష్మణ్,రవి ,మాజీ పిఏసిఎస్ చైర్మన్ మెరుగు రాజేశం, మాజీ టెంపుల్ చైర్మన్ గొర్ల కేశవులు,సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు యువత తదితరులు పాల్గొన్నారు. తుంగుర్ గ్రామ సీనియర్ నాయకులు మిట్టపెల్లి గంగన్న తల్లి రామలక్ష్మి మరణించగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అర్జకోట రాజగోపాల్ రావు ఉప సర్పంచ్ శీలం లింగన్న,మాజీ సర్పంచ్ పిప్పల గంగారాజు,నాయకులు కొల్వాయ్ పాక్స్ చైర్మన్ నవీన్ రావు, పార్టీ మండల అధ్యక్షుడు నారపాక రమేష్,సర్పంచ్ రంగు లక్ష్మణ్,ఆడేపు రవి కుమార్,శీలం రమేష్, రమాకిష్ట్ గంగాధర్,దోసారాపు బుచన్న,మాజీ సర్పంచ్ చుంచు నరేందర్, మ్యాడ మల్లేశం,సంకటాల రాజేశం,గాజర్ల రామచందర్ గౌడ్,సంకటాల జలపతి, బండారి తిరుపతి పాల్గొన్నారు.

రోడ్డు పరిరక్షణకు నిర్మించిన కందకం ధ్వంసం

పునరుద్ధరించాలని ప్రజావాణిలో రైతుల వినతి



ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఈ నెల 4న వీబీజీ రాంజీ పథకం కింద మన్నెగూడెం లింగారెడ్డి తోట నుంచి బంటు గంగారం తోట వరకు వర్షపు నీరు రోడ్డుపై నిల్వకుండా ఉపాధి హామీ కూలీలతో అధికారులు కందకం నిర్మించారు. అయితే, కందకం పక్కనే ఉన్న తోట యజమాని బోల్లం నరసయ్య ఇటీవలే మూడు రోజుల క్రితం బ్లేడ్ బండితో దానిని పూడ్చివేయడంతో సమస్య మళ్లీ మొదటికొచ్చింది.దీంతో ఆ ప్రాంత రైతులు సోమవారం ప్రజావాణిలో తహసీల్దార్ సీహెచ్ గణేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వర్షాకాలంలో రోడ్డు బురదమయంగా మారి, గుంతలు ఏర్పడటంతో వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కందకం ఉంటే వర్షపు నీరు అందులోకి వెళ్లి రోడ్డు దెబ్బతినకుండా ఉంటుందని, రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పూడ్చివేసిన కందకాన్ని తిరిగి పునరుద్ధరించాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు గడ్డం మహేష్, ఎడ్లోల్ల చిన్నయ్య, గజ్జ రంజిత్,కోనమ్మ రాజారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

నాలా పేరుతో రియల్టర్ల మాయాజాలం



ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ 2వ వార్డు,రాజీవ్ రహదారిని ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 518/4, 519లలో డిటిసిపిఅనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న అక్రమ వెంచర్‌ను తక్షణమే నిలిపివేయాలని,అమాయక ప్రజలను మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎస్ఎస్‌యూఐ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బండారి సునీల్ గౌడ్ జిల్లా కలెక్టర్‌ను కోరారు.సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన కలెక్టరేట్ పరిపాలన అధికారికి లిఖితపూర్వక వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సునీల్ గౌడ్ మాట్లాడుతూ సదరు సర్వే నెంబర్లలోని భూములు భూభారతి పోర్టల్‌లో ఇప్పటికీ వ్యవసాయ భూములుగానే నమోదై ఉన్నాయని,కేవలం నాలా ప్రక్రియ నడుస్తుండగానే కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు,భూ యజమానులు డిటిసిపిలేదా మున్సిపాలిటీ అనుమతులు లేకుండా అక్రమంగా లేఅవుట్ చేస్తున్నారని ఆరోపించారు. డిటిసిపి లేని ప్లాట్లను నాలా ఆధారంగా కొనుగోలు చేస్తే భవిష్యత్తులో భవన నిర్మాణ అనుమతులు రావని, ప్రజలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ అక్రమ వెంచర్‌పై పూర్తిస్థాయి విచారణ జరిపించి,రెవెన్యూ అధికారుల ద్వారా నాలా ప్రక్రియను,సబ్ రిజిస్ట్రార్ ద్వారా ప్లాట్ల రిజిస్ట్రేషన్లను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.అలాగే మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని,10 శాతం భూమిని పురపాలక సంఘం పేరిట బదలాయించేలా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్‌ను వేడుకున్నారు.

ఉద్యమాల గడ్డపై సిఎం జన్మదిన వేడుకలు!



ప్రజాపక్షం/ముత్తారం : తెలంగాణ ఉద్యమాలకు ఊపిరిపోసిన చారిత్రాత్మక ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఆదివారం ముత్తారం మండలానికి చెందిన ఉస్మానియా విద్యార్థి నాయకులు రామంచ దేవేందర్, మంథని రవీందర్ ఆధ్వర్యంలో ఈ సంబరాలు నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ప్రజలకు మరిన్ని సేవలందించాలి : ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ ఉద్యమాల గడ్డ అయిన ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆయన మరిన్ని సేవలందించేలా భగవంతుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఉస్మానియా విద్యార్థుల పట్ల, నిరుద్యోగుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉంటూ మరిన్ని మంచి నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.ఈ వేడుకల్లో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సిఎం రేవంత్ రెడ్డిపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. సిఎంకు అనుకూలంగా నినాదాలు చేస్తూ ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో సందడి చేశారు.ఈ కార్యక్రమంలో ముత్తారం మండలానికి చెందిన విద్యార్థి నాయకులతో పాటువనగండ్ల విజయ్ కుమార్,మల్లెపాక రాజు,ఎర్ర స్వామి,కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులు,ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

భీమన్న గుడి నిర్మాణానికి స్థలం ఉదారత



ప్రజాపక్షం/ఎండపెల్లి: భీమన్న గుడి నిర్మాణానికి రెండు గుంటల స్థలం ఇచ్చి ఉదారత చాటుకున్న వ్యక్తని గ్రామస్తులు అభినందించారు.జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజరాంపల్లి గ్రామానికి చెందిన ఏలేటి రాజారాం రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు ఏలేటి చంద్ర రెడ్డి రైస్ మిల్ పక్కన పెద్దన్న భీమన్న గుడి నిర్మాణం కొరకు 2 గుంటల స్థలాన్ని యాదవ సంఘానికి భూ దానం చేశారు.గుడి నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంఘ రమేష్,ఉప సర్పంచ్ మెరుగు జంపయ్య, ఏలేటి వారసులు ఏలేటి విజయ మోహన్ రెడ్డి ,రాజేశ్వర్ రెడ్డి, రాందేవ్ రెడ్డి,అనిల్ రెడ్డి,యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ



ప్రజాపక్షం/మల్లాపూర్ : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. మండల కేంద్రంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయనీ,గాంధీనగర్ పక్కనగల, బర్ల మంద సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమి ఆక్రమించుకుని నిర్మాణం చేపడుతున్నారని, గ్రామంలో ప్రభుత్వ భూములలో నిర్మాణాలు చేపడుతున్నారని ,రెవెన్యూ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని తక్షణమే విచారణ చేపట్టి ప్రభుత్వ భూములను కాపాడాలని మాజీ ఎంపిటిసి మోరపు గంగారాజం అధికారులను కోరారు. వానకాలంలో రైతులు పండించిన సన్న వడ్లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించిన ధరకు వడ్లకు రేటు పెంచాలని లేనియెడల భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని ఫిర్యాదు చేశారు.మండలంలోని వేంపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీని ఆనుకొని ఉన్న డంపింగ్ యార్డ్, స్మశాన వాటికను తొలగించాలని,జనవాసాలకు దూరంగా ఉన్న ప్రభుత్వ భూమిలో డంపింగ్ యార్డ్ ,స్మశాన వాటిక ఏర్పాటు చేసి కాలనీవాసుల సమస్యను తీర్చాలని గ్రామానికి చెందిన ఇస్లావత్ శంకర్,శ్రీకాంత్,తదితరులు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సోమేశ్వర సన్నిధిలో భక్తులకు అన్నదానం

ప్రజాపక్షం/ మల్లాపూర్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ కనక సోమేశ్వర కొండపై వెలసిన స్వామి వారి ఆలయానికి సోమవారం భక్తుల తాకిడి ఎక్కువైంది.ఉదయం నుండి భక్తులు కాలినడకన కొండపైకి చేరుకొని పవిత్ర కోనేటిలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. స్వామివారి దర్శించుకున్న భక్తులకు కొండ కింద గ్రామానికి చెందిన దాతలు ఎర్ర రాజు లక్ష్మీ దంపతులు మహోన్నదాన కార్యక్రమాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ క్యాతం సురేష్ రెడ్డి,వైస్ చైర్మన్ గంగా నరసయ్య,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా దీపావళి వేడుకలు



ప్రజాపక్షం/ముత్తారం: పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యాప్తంగా దీపావళి పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో ఎంతో ఉత్సాహంగా, సంతోషాల మధ్య ఈ కాంతుల పండుగను జరుపుకున్నారు. మండల వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పండుగ ప్రశాంత వాతావరణంలో,అత్యంత వైభవంగా ముగియడంతో ప్రజలంతా ఆనందం వ్యక్తం చేశారు.

పుస్తకాల అందజేత



ప్రజాపక్షం/నేరడిగొండ: నేరడిగొండ మండల కేంద్రంలోని గ్రంథాలయానికి రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ సోమవారం సొంత నిధులతో పోటీ పరీక్షల పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువత ఉన్నత ఉద్యోగాలు సాధించడానికి పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రభుత్వ నోటిఫికేషన్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్, జ్యోతిరామ్, గ్రంథపాలకుడు శ్రీకాంత్, స్వామి, జగన్ పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లోకి చేరికలు



ప్రజాపక్షం/నేరడిగొండ: మండలంలో కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇస్తూ గుత్పల్ సర్పంచ్, కిష్టాపూర్ ఉపసర్పంచ్ తమ అనుచరులతో కలిసి సోమవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ గ్రూప్ తగాదాలు, మోసపూరిత పాలన తట్టుకోలేక నాయకులు బిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన బాపురావు



ప్రజాపక్షం/నేరడిగొండ: నేరడిగొండ మండలం సవర్గం సర్పంచ్ జాదవ్ మహేందర్ మాతృమూర్తి జానీబాయి మృతి చెందగా, సోమవారం తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు రాథోడ్ బాపురావు వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బానోత్ వసంత్‌రావు, ఆత్రం రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి ప్రమిదలకు గిరాకీ కరువు

ప్రజాపక్షం/మావల: దీపావళి పండుగ సందర్భంగా ఆదిలాబాద్ మార్కెట్‌లో విద్యుత్ దీపాలు, డెకరేషన్ వస్తువుల కొనుగోళ్లతో రద్దీ నెలకొంది. అయితే, చైనా వస్తువులు, రంగుల విద్యుత్ దీపాల వినియోగం పెరగడంతో చేతితో తయారు చేసిన మట్టి ప్రమిదలకు గిరాకీ తగ్గిపోయిందని కుమ్మరి వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు మట్టి ప్రమిదలను కొనుగోలు చేసి తమ జీవనోపాధిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

ఆదివాసుల దండారీ ఉత్సవాలు

ప్రోత్సాహకం అందించిన న్యాయవాది పంద్రం శంకర్



ప్రజాపక్షం/బోథ్ : బోథ్ మండలంలోని పిప్పల్‌దరి గ్రామంలో దండారీ ఉత్సవాల సందర్భంగా న్యాయవాది పంద్రం శంకరి మాట్లాడుతు ఆదివాసీల సంస్కృతికి నిలువుటద్దం 'దండారీ ఉత్సవాలు' అని అన్నారు. ఆదివాసీల అత్యంత పవిత్రమైన, సాంప్రదాయబద్ధమైన దండారీ, గుస్సాడి ఉత్సవాలు మన సంస్కృతికి ఐక్యతను చాటుతాయి అని పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న ఈ ఆదివాసీ సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. దీపావళి పండుగను పురస్కరించుకుని జరుపుకునే ఈ ఉత్సవాలు కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, ఇది ప్రకృతిని పూజిస్తూ, గ్రామాల మధ్య బంధాలను, సోదరభావాన్ని పెంపొందించే గొప్ప వేదిక అని అన్నారు. సంస్కృతి పరిరక్షణ: మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునికత వైపు వెళ్తున్నప్పటికీ, మన మూలాలను, గుసాడి నృత్య కళను, సాంప్రదాయ వాద్య పరికరాలను రాబోయే తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేశ్రం అనసూయ, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఓరుగంటి స్వామి,పిప్పల్‌దరి మాజీ సర్పంచ్ బండారి శ్రీధర్ రెడ్డి,కరత్వాడ సర్పంచ్ దుర్వ విశ్వేశ్వర్ రావు, ఉమ్మడి గ్రామపంచాయతీ కూచులాపూర్ మాజీ సర్పంచ్ తొడసం అనసూయ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.


సక్కీగూడలో గుస్సాడీ నృత్యాలు



ప్రజాపక్షం/పెంబి : పెంబి మండలం సక్కీగూడ గ్రామంలో గిరిజన సంప్రదాయ గుస్సాడీ నృత్యాలు అంబరాన్ని తాకాయి. గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా గుస్సాడీ కళాకారులు తలపై నెమలి ఈకలు ధరించి,డప్పు చప్పుళ్లకు తగ్గట్టుగా చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.మన సంస్కృతిని,గిరిజన ఆచారాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని గ్రామ సర్పంచ్ శిడం శశికళ శంకర్ పేర్కొన్నారు.అదేవిధంగా ఈ గుస్సాడీ సంప్రదాయం ప్రకారం దండారీ ఉన్న గ్రామం వాళ్లు ఒక గ్రామం నుండి దండారీ ఉత్సవాలు నిర్వహించడానికి మరో గ్రామం వెళ్లి అక్కడ గ్రామం వారు,ఇక్కడ గ్రామాలకు వస్తు తమ ప్రదర్శన ఇస్తూ గ్రామస్తులను మంత్ర ముద్దల్ని చేస్తూ ఉంటారు.గుస్సాడీ టోపీ ధరించిన వారు , ఇతరులు ఉత్సవాలు అయిపోయే వరకు నియమ నిష్ఠలతో ఉంటారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శశికళతో పాటు గ్రామ పెద్దలు శిడం లక్ష్మణ్, తుకారం స్వయం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు

గిరిజన గూడెంలో ఇందిరమ్మ ఇళ్ల వద్ద దీపావళి వెలుగులు

సంబరాల్లో పాల్గొన్న ఎంబడి రాజేశ్వర్



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : మారుమూల గిరిజన గ్రామంలోని పేద కుటుంబాలతో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్ దీపావళి వేడుకలు జరుపుకున్నారు.సారంగాపూర్ మండలం పెండల్‌దరి గిరిజన గ్రామంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాదీతో కలిసి ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి, లబ్ధిదారుల కుటుంబాలతో పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వేడుకలు నిర్వహించాలనే సంకల్పంతో గ్రామాన్ని సందర్శించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మమేకమయ్యారు. వారికి టపాసులు, స్వీట్లు పంపిణీ చేసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంబడి రాజేశ్వర్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి సొంతింటి కోసం ఎదురుచూసిన పేదల కల ఇందిరమ్మ ఇళ్లతో సాకారం కావడం సంతోషకరమన్నారు.పేదల ఇళ్ల లో దీపావళి వెలుగులు నిండటం ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల కష్టసుఖాల్లో నాయకులు భాగస్వాములు కావడమే నిజమైన ప్రజా సేవ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు షేక్బాయ్, భూ మన్న, డాక్టర్ సెల్ నాయకుడు డాక్టర్ ప్రవీణ్ కుమార్, మాజీ మండల అధ్యక్షుడు బొల్లోజు నరసయ్య, కొత్తకాపు పోతారెడ్డి, రాజేశ్వర్ రావు, బట్టు భోజన్న,జిల్లా కార్యదర్శి ఎంబడి రాకేష్,ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నాగరావు దంపతులు,గంగారం, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శిఖర్ కైలాస్‌లో ఘనంగా దీపావళి వేడుకలు

ప్రజాపక్షం/బోథ్ : దీపావళి సందర్భంగా శ్రీ శిఖర్ కైలాస్ మందిరాన్ని పూలతో అలంకరించి మహాదేవునికి, నర్మదేశ్వరునికి,12 జ్యోతిర్లింగాలకు శ్రీ లింభాజీ మహారాజ్ దంపతులు ప్రత్యేక పూజలు చేసి దీపాలను వెలిగించి హారతి ఇచ్చి నైవేద్యాన్ని సమర్పించారు. భక్తులకు ప్రసాదాన్ని పంచి భక్తుల ఆనందోత్సవాల మధ్య టపాసులను పేల్చి, భక్తులందరూ ఆనందోత్సవాలతోఅష్టైశ్వర్యాలతో వారి జీవితాల్లో వెలుగులు వెల్లి విరియాలని వారి జీవితాలు పిల్లాపాపలతో కళకళలాడుతూ సంతోషంగా ఉండాలని మహాదేవున్ని కోరారు.

జిడి ఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థికి ఆర్థిక సాయం



ప్రజాపక్షం/భైంసా : భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిరం కిసాన్ గల్లి పాఠశాలలో 9వతరగతి చదువుతున్న పేద విద్యార్థిని ఎర్రమోల్ల విజయలక్ష్మికి తల్లిదండ్రులు లేరు. ఆమె బాగోగులు, చదువు వాళ్ల నానమ్మ చూసుకుంటోంది. తను వృద్ధాప్య సమస్యలతో బాధపడుతుండటంతో అది గమనించిన జిడిఆర్ మెమోరియల్ ట్రస్ట్ అక్కున చేర్చుకుంది. విద్యార్థిని చదువు కోసం ట్రస్ట్ ద్వారా కొంత ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా జిడిఆర్ మెమోరియల్ ట్రస్ట్‌కు పాఠశాల ప్రబంధ కారిణి తరుఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

విద్యార్థులకు న్యాయం చేయాలి



ప్రజాపక్షం/లోకేశ్వరం : లోకేశ్వరం మండలంలోని రాజుర ప్రాథమిక పాఠశాలలో 258 విద్యార్థులు ఉండగా ఉపాధ్యాయులతో పాటు , వీడీసీ ద్వారా 8 విద్యా వాలంటీర్లు ఉన్న విద్యార్థులకు విద్య సమకూరడం లేదు,ప్రాథమిక పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ పుప్పాల రోహిత్ ,ఉప సర్పంచ్ బొమ్మెన సురేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రామారావు పటేల్ ను సంప్రదించగా డీఈవో భోజన్నకు విన్నవించగా ఒక టీచర్‌ను పాఠశాలకు పంపుతామని తెలిపారు. కానీ టీచర్ మాత్రం రికార్డులో రాజుర పాఠశాలకు వచ్చినట్టు ఉండడం జరుగుతుంది.విద్య బోధన వేరే గ్రామంలో విధులు,విద్యా బోధన చేయడం జరుగుతుందని పేరెంట్స్ కమిటీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అధికారులు నాయకులు స్పందించి విద్యార్థులకు న్యాయం జరిగేలా స్పందించి ఒక టీచర్ను పంపాలని కోరారు.ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ ఒరికే అశోక్,ధర్మరాజ్ మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్ పాల్గొన్నారు.

నిర్మల్ నుంచి కాళేశ్వరానికి ఆర్టిసి ఎక్స్‌ప్రెస్ బస్సు

డిపో మేనేజర్ పండరి

ప్రజాపక్షం /నిర్మల్ టౌన్ : నిర్మల్ ఆర్టిసి డిపో నుంచి పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరానికి ప్రతిరోజూ ఎక్స్‌ప్రెస్ బస్సు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ పండరి తెలిపారు.ఈ బస్సు ఉదయం 8 గంటలకు నిర్మల్ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1.30 గంటలకు కాళేశ్వరం చేరుకుంటుందని పేర్కొన్నారు. తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 2.30 గంటలకు కాళేశ్వరం నుంచి బయలుదేరి రాత్రి 8 గంటలకు నిర్మల్ చేరుకుంటుందని తెలిపారు. కాళేశ్వరం వెళ్లే భక్తులు,ప్రయాణికులు ఆర్టిసి అందిస్తున్న ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు.

ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం



ప్రజాపక్షం/లోకేశ్వరం : లోకేశ్వరం మండలంలోని కాండ్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం మాజీ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు షఫీ, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మహేష్, దేవేందర్‌లు గృహప్రవేశం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద కుటుంబాల కోసం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని ఈరోజు దీపావళి సందర్భంగా నిరుపేద కుటుంబాలకు వెలుగులు నింపేందుకు గృహప్రవేశం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి, వీన్, హుస్సేన్, నరేష్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో సిఎం జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జన్మదినం, దీపావళి పండుగను పురస్కరించుకొని నిర్మల్ పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో వేడుకలు నిర్వహించారు.పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల హరీష్ నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి టపాసులు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు.అనంతరం వృద్ధులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు, స్వీట్లు పంపిణీ చేశారు.వృద్ధులతో కలిసి పండుగ జరుపుకోవడం ఎంతో సంతృప్తినిచ్చిందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కత్తి నితీష్,షేక్ ఖలీల్,సిద్దుల సురేష్,ప్రశాంత్,అనిల్ నాయడి, మణితేజ, చిన్నారెడ్డి, నిసార్, సఫదర్, తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాయి భోజన్ అన్నదానం



ప్రజాపక్షం/బెల్లంపల్లి టౌన్ : బెల్లంపల్లి పట్టణంలోని సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం సాయి భోజన్ అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. దహెగాం మండలం హత్తిని గ్రామానికి చెందిన నారా వనజ, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా బిజెపి మహిళా మోర్చ అధ్యక్షురాలు సహకారంతో అన్నదానం నిర్వహించినట్లు ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని పలు ప్రాంతాల్లో యాచకులు, మానసిక వికలాంగులు, వృద్ధులు, అనాథలు, నిరుపేదలకు సాయిభోజన్ అన్నదానాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు మేనేజర్ బొద్దున నతీష్, సభ్యులు, సేవలు, గురువు హర్షిత్ పాల్గొన్నారు.

కార్తీక మాస ప్రత్యేక యాత్ర బస్సు

ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్: కార్తీక మాసం సందర్భంగా టిజిఎస్ఆర్టీసి నిజామాబాద్ 2వ డిపో నుంచి 25 నుంచి 30 వరకు ప్రత్యేక పుణ్యక్షేత్ర యాత్ర బస్సులను ఏర్పాటు చేశామని నిజామాబాద్ 2వ డిపో మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. నిజామాబాద్ నుండి ఓంకారేశ్వర్, ఉజ్జయిని, షిర్డీ సహా 10 ప్రముఖ క్షేత్రాలను సందర్శించేలా యాత్ర ఉంటుందని, ఇందుకుగాను, టికెట్ ధర రూ. 6 వేలు నిర్ణయించినట్లు తెలిపారు. కావున నిజామాబాద్ ప్రజలు కార్తీక మాసం వేల పెద్ద సంఖ్యలో వినియోగించుకోవాలని కోరారు.

అనాథ పిల్లలకు అండగా ఉంటా: రాజు



ప్రజాపక్షం / జమ్మికుంట : జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, స్వప్న దంపతుల ఏకైక కుమార్తె అభిజ్ఞరాం రెండో జన్మదిన వేడుకలు జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలోని స్పందన అనాథాశ్రమంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు స్వప్న దంపతులు మాట్లాడుతూ తమ కుమార్తె అంబాల అభిజ్ఞరాం రెండో జన్మదిన వేడుకలు స్పందన అనాథాశ్రమంలో అనాథ పిల్లలతో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అనాథాశ్రమానికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ సీనియర్ నాయకుడు మహమ్మద్ సందాని తదితరులు పాల్గొన్నారు.

'పల్లె' గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల మధ్య పండుగ



ప్రజాపక్షం/ఆర్మూర్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పల్లె గ్రామంలో సర్పంచ్ పార్దేమ్ మనీషా సంజీవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల మధ్య దీపావళి పండగను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఓ వైపు ఎన్నో ఏళ్ల సొంతింటి కల సాకారం కావటంతో లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియగా, మరోవైపు దీపావళి పండగ వెలుగులతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. సొంతింటి కలను సాకారం చేస్తూ పేద, మధ్య తరగతి కుటుంబాలకు అండగా నిలుస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇల్లు అనేది ప్రతి పేద కుటుంబం జీవితకాల స్వప్నమని, ఆ కలను నిజం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందని సర్పంచ్ పార్దేమ్ మనీషా సంజీవ్ పేర్కొన్నారు. సొంతింటి కల నెరవేరి ఆనందం.. దీపావళి దీపాల కాంతులతో పల్లె గ్రామంలో పండగ సందడి నెలకొంది. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుంకపాక రవి, ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి లోక హరీష్‌రెడ్డి, కారోబార్‌లు నవీన్, లాస్య, ఇందిరమ్మ ఇళ్ల యజమానులు భూమేష్, సౌందర్య పాల్గొన్నారు.

పిఎం జన్‌మన్ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు



ప్రజాపక్షం/వాంకిడి : పివిటిజి సామాజిక వర్గానికి చెందిన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పక్కా ఇళ్లు మంజూరు చేయడమే కాకుండా మంజూరైన ఇళ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలని తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగో రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా సరైన నివాస సౌకర్యాలు లేకుండా జీవనం సాగిస్తున్న తమ సామాజిక వర్గ కుటుంబాల సమస్యలను ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించి పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా నాగోరావు మాట్లాడుతూ, తమ సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలు అనేక గ్రామాలలో కనీస మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. నివాసానికి సరైన ఇంటి స్థలం అందుబాటులో లేకపోవడం, గ్రామాలకు రహదారులు లేకపోవడం, తాగునీటి సమస్యలు ఉండటం వంటి సమస్యలు ప్రజలను వెంటాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం హామీలకే పరిమితం కాకుండా తమ గ్రామాల్లో పర్యటించి తమ సామాజిక వర్గ కుటుంబాల వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పిఎం జన్‌మన్ పథకం ద్వారా అర్హులైన పివిటిజి కుటుంబాలందరికి పక్కా ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

పిచ్చి మొక్కలతో ప్రమాద ఘంటికలు...

ప్రజాపక్షం/పెంచికలపేట : కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికలపేట మండలంలోని కాగజ్‌నగర్ –పెంచికలపేట ప్రధాన రహదారిపై పిచ్చి మొక్కలు వాహనదారులకు ప్రాణసంకటంగా మారుతున్నప్పటికి అధికరులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా పెంచికలపేట నుండి బొంబాయిగూడ మధ్యలో ఉన్న ఆర్ అండ్ బి రహదారి వెంట పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి రోడ్డుపైకి వస్తుండటంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అయినప్పటికి సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ సమస్యపై గతంలో పలు పత్రికల్లో కథనాలు ప్రచురితమైనప్పటికి అధికారులు స్పందించకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతున్నా అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. ఈ నేపధ్యంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో గుంట్లపేట గ్రామ ఉపసర్పంచ్ గిరుగుల చిన్నయ్య ఎంపిడిఒ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. రహదారి వెంట జరుగుతున్నాయని, మరిన్ని ప్రమాదాలు జరుగక ముందే ఆర్ అండ్ బి అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లి తక్షణమే మొక్కలను తొలిగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఘనంగా సిఎం జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/ఆర్మూర్ : నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆర్మూర్ పట్టణంలోని పివిఆర్ భవన్‌లో సిఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిబాబాగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం మహాలక్ష్మీ పథకం, ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతితో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, రైతు సంక్షేమ కార్యక్రమాలు, చేయూత పింఛన్లు, విద్యార్థులకు విద్యావకాశాలు వంటి పథకాలతో పేద, మధ్యతరగతి ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రజాపాలనకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం సిఎం ముందుకు సాగుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు గోనె రఘు, మున్సిపల్ వైస్‌చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ లింగాగౌడ్, డిసిసి ఉపాధ్యక్షుడు వెంకట్రామ్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్, కౌన్సిలర్లు నవీన్, భూపేందర్, హన్మాండ్లు, శ్రీనివాస్, ప్రసాద్, సుమన్ పాల్గొన్నారు.

ఉచిత ఒపి సేవలు

ప్రజాపక్షం/ధర్పల్లి: నిహారిక చిల్డ్రన్స్ ఆస్పత్రి యాజమాన్యం ప్రతి బుధవారం ఉచిత ఒపి సేవలతో పాటు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించటం అభినందనీయమని సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ధర్పల్లి మండల కేంద్రంలోని నిహారిక చిల్డ్రన్స్ ఆస్పత్రి యాజమాన్యం గోపు నరేష్ సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి బుధవారం ఉచిత ఒపి సేవలు, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించటం అభినందనీయమన్నారు. జిల్లాస్థాయిలో అందించే వైద్యాన్ని మండల కేంద్రంలో ఆధునాతన వైద్య విధానంతో అందించడం గొప్ప విషయమన్నారు. మెరుగైన వైద్య సేవలందిస్తూ హాస్పిటల్ యాజమాన్యానికి గ్రామప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో నరేష్, బాల్‌రెడ్డి, చిన్నయ్య, రామదాసు, షంసుద్దీన్ పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించి ప్రజాసమస్యలు తీర్చాలి: సురేష్



ప్రజాపక్షం/కాసిపేట : కాసిపేట గ్రామపంచాయతీ పరిధిలోని ఒక టవ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రక్షణ సేన కాసిపేట మండల అధ్యక్షుడు సోదారి సురేష్ ఆధ్వర్యంలో నాయకులు ఈ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సోదారి సురేష్ మాట్లాడుతూ, ఒక టవ వార్డు పరిధిలో రోడ్ల సమస్య తీవ్రంగా ఉందని ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన చోట్ల తక్షణమే నూతన సిసి రోడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. అలాగే మురుగు కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలిగించి, మురుగునీరు సజావుగా సాగిపోయేలా చర్యలు చేపట్టాలని కోరారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులు పూర్తి కాకపోవడంతో ప్రజలు తీవ్ర తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారని, యుద్ధ ప్రాతిపదికన పైప్‌లైన్ పనులు పూర్తి చేసి ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు సరఫరా చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన యువజన విభాగం నాయకుడు గంగాధరి రాజ్‌కుమార్‌తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ



ప్రజాపక్షం/కాగజ్‌నగర్ : దీపావళి పండుగను పురస్కరించుకుని కాగజ్‌నగర్ పట్టణ మున్సిపాలిటిలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఒకటవ వార్డు కౌన్సిలర్ తాజ్‌బాబా ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్, మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కార్మికుల సేవలు ఎంతో విలువైనవని నాయకులను కొనియాడారు. ఎండ, వానా అనే తేడా లేకుండా ప్రజల ఆరోగ్యం, పట్టణ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న కార్మికుల సేవలను గుర్తించి వారిని గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పండుగ వేళ కార్మికుల ముఖాల్లో ఆ నందం నింపాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారమే పోలీసుల ప్రధాన బాధ్యత

ఎస్‌పి జానకి షర్మిల



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : ప్రజల సమస్యలపై పోలీసులు తక్షణమే స్పందించి బాధితులకు సకాలంలో న్యాయం అందించాలని ఎస్‌పి జానకి షర్మిల అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల ఫిర్యాదులు,వినతులను ఆమె స్వయంగా స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని చట్టప్రకారం పరిష్కారం చూపాలని సూచించారు. ఫిర్యాదుల విషయంలో నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజల భద్రత,శాంతిభద్రతల పరిరక్షణతో పాటు బాధితులకు అండగా నిలవడం పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.ప్రజావాణి ద్వారా ఉన్నతాధికారులను నేరుగా కలిసి సమస్యలు వివరించుకునే అవకాశం ఉందని,ప్రతి ఫిర్యాదును బాధ్యతగా తీసుకొని పరిష్కారం కోసం నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం కలిగేలా అధికారులు,సిబ్బంది సేవాభావంతో విధులు నిర్వహించాలని ఎస్‌పి సూచించారు.